# నా కొరియా ప్రయాణం

## రచన : కొవ్వలి సాయి శౌర్యవరేణ్య

రెండు వేల ఆరులో నేను, మా అమ్మ, మా అక్క కొరియాకు వెళ్ళాము. హైదరాబాదులో రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో మలేసియన్ ఏర్లైన్స్ ఎక్కి మలేసియా రాజధాని కౌలాలంపూర్ కు వెళ్ళాము. ఆ ఏర్పోర్టునుండి కథయ్ పసిఫిక్ ఏర్లైన్స్ ఎక్కి హాంగ్కాంగుకు, అక్కడ నుండి కొరియాకు వెళ్ళాము.

మేము కొరియాలో చాలా చూశాము. ఒక ఐలాన్డ్ కూడా చూశాము. దాని పేరు డోగ్ జుగ్ డో. డో అంటే కొరియాన్ భాషలో ద్వీపం (ఐలాన్డ్) అని అర్ధం. కొరియాలో కొన్ని బీచులను, జలపాతాలను, గుళ్ళను చూశాము. అక్కడ చాలా చల్లగానూ, ప్రశాంతంగానూ వుంది. అక్కడ పర్వతాలు ఎక్కువగా ఉంటాయి.

కొరియా క్యాపిటల్ సియోల్. అది ఎంతో సుందరంగా వుంటుంది. సియోల్లో మేము కోన్కుక్ యూనివర్సిటీలో ఉండేవాళ్ళం. కోన్కుక్ యూనివర్సిటీ దగ్గరలో ఎల్ మార్ట్ అనే పెద్ద కొట్టు ఉంది. దానిలో కూరలూ, ఆట బొమ్మలు, మొదలైనవెన్నో దొరుకుతాయి.

సియల్లో సబ్ వే ఉంది. దానిలో పదకొండు రంగుల రైళ్ళు ఉన్నాయి. వాటిలో మంచి సీట్లు వుంటాయి. ఏ.సి కూడా ఉంటుంది. సబ్వే మ్యాపులు చూసి చిన్నపిల్లలు కూడా ఎవరిసహాయంలేకుండా సులభంగా ప్రయాణంచేయగలరు.

మేము ఇన్టర్నేషనల్ గెస్ట్ హౌస్లో ఉండేవాళ్ళం. దీని ఎదురుకుండా ఒక చెరువు ఉంది. దాని పేరు ఇల్గాం చెరువు. దీని చుట్టూరా పచ్చని చెట్లు వుంటాయి. మా గెస్ట్ హౌస్లో ఏడు అంతస్తులు వున్నాయి. మేము ఆరవ అంతస్తులో ఉండేవాళ్ళం. గెస్ట్ హౌస్ ఎడం పక్కన ఒక మానవ నిర్మిత అడవి ఉంటుంది. దాని చుట్టూరా పచ్చగా ఉంటుంది. సియోల్ చాలా అందమైన చోటు. మీరు ఈ చోటును తప్పక చూడాలి.

నా కొరియా పర్యటన మరచిపోలేని జ్ఞాపకంగా మిగిలింది.

****

పేరు : కొవ్వలి సాయి శౌర్యవరేణ్య
6వతరగతి, ఆంధ్రమహిళాసభ పి.ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్
అభిరుచులు : బొమ్మలు గీయడం, సంగీతం.

